తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
20 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 75
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna








# దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

- స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం
- క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహక శిక్షణ ఇవ్వాలి
- ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు.
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ సీఎం రేవంత్ సమీక్ష

**తరంగాలు హైదరాబాద్,**
దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. -మిగతా 2 లో




## కొన ఊపిరితో ఉండగా వైద్యురాలిపై అత్యాచారం

- తీవ్రంగా ప్రతిఘటించి ఓడిపోయిన యువతి
- పోస్ట్ మార్టమ్ నివేదికలో పలు కీలక విషయాలు

**కోల్‌కతా,** జూనియర్ డాక్టర్ అభయపై కొన ఊపిరితో ఉన్నప్పుడే లైంగికదాడి జరిగినట్టు పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేల్చారు. గొంతునులమడంతో ఎములకు విరిగిపోయాయని తెలిపారు. ఒంటిపై మొత్తం 14తీవ్రమైన గాయాలున్నట్లు వెల్లడించారు. గొంతు ఎముకలు విరిగిపోయాయని, అభయ శరీరంపై కొరికిన గాట్లు, గోళ్లతో గీచిన -మిగతా 2 లో



## కాంగ్రెస్ అంటేనే మోసం

- రైతు బంధు విషయంలో ఘోరంగా విఫలం
- రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆందోళనలు
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్


**తరంగాలు-కరీంనగర్,**
రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసమని.. రైతు బంధు విషయంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులు రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తే.. రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని అవమానించారని చెప్పారు. త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో రుణమాఫీపై ఆందోళనలు చేపడతామని.. రైతులకు అండగా నిలుస్తామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి -మిగతా 2 లో



## మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు


**న్యూఢిల్లీ హైదరాబాద్,**
దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.. రక్షా బంధన్ ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరంద్రమోడీకి చిన్నారులు రాఖీ కట్టారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. -మిగతా 2 లో

# తెలంగాణకు రాజీవ్‌కు ఏం సంబంధం



- సచివాలయం ఎదురు విగ్రహాన్ని ఆమోదించం
- బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే తొలగిస్తాం
- విమానాశ్రయం తదితర పేర్లు కూడా మార్చేస్తాం
- కాంగ్రెస్ నిర్ణయంపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్

**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నట్లు వెల్లడించారు. రాఖీ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలపై మండిపడ్డారు. రాజకీయాల్లో అధికారం, పదవులు శాశ్వతం కాదన్నారు. -మిగతా 2 లో



## రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

- తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి
- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు
- హైదరాబాద్ నగరంలో దంచికొట్టిన వాన
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు

**విజయవాడ/హైదరాబాద్,**
తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న -మిగతా 2 లో



## రుణమాఫీ కాలేదంటే అరెస్ట్ చేస్తారా

- కడుపు మండి ఆందోళన చేస్తే అరెస్ట్‌లా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,**
రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం -మిగతా 2 లో

# 1.20 లక్షల రైతు ఖాతాల్లో జమకాని రుణమాఫీ

- ఆధార్ తదితర వివరాలు సక్రమంగా లేక ఆలస్యం
- వారందరికి త్వరలోనే రుణమాఫీ అమలు
- ఇంతపెద్ద మొత్తంలో దేశంలో ఎక్కడా మాఫీ జరగలేదు
- మాఫీపై విపక్షాల విమర్శలు అత్యంత దారుణం
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**తరంగాలు హైదరాబాద్,**
రాష్ట్రంలో జరిగిన రుణమాఫీ.. దేశంలో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతులను రుణవిముక్తులను చేయాలని తాము సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని, వారికి కూడా నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నామని మండిపడ్డారు.ఎర్రమంజిల్‌లోని జలసౌధలో ఆయన -మిగతా 2 లో

# దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

(మొదటి తరువాయి)

ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో–ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చి దిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు.. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# తెలంగాణకు రాజీవ్‌కు ఏం సంబంధం

(మొదటి తరువాయి)

రాష్ట్ర ఆత్మగౌరవాన్ని చాటేలా కేసీఆర్ సచివాలయాన్ని కడితే.. కాంగ్రెస్ సర్కారు రాజీవ్ విగ్రహం చేయడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా ? నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం విగ్రహాన్ని పెట్టినా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. అలాగే, రాష్ట్రంలో రాజీవ్ పేరుతో ఉన్న రింగ్ రోడ్డు, హైదరాబాద్ విమానాశ్రయం సహా ఇతర సంస్థల పేర్లను సైతం మారుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో ఇందిరా గాంధీ, రాజీవ్ పేర్లతో హైదరాబాద్‌లో చాలానే ఉన్నాయన్న కేటీఆర్.. కాంగ్రెస్ ఇప్పటికైనా మారకుంటే అధికారంలోకి వచ్చాక మారుస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మనసు మార్చుకుని అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకో లేకపోతే జూబ్లీహిల్స్‌లో లేదంటే.. ఇంట్లో పెట్టుకోవాలన్నారు. అంతేగానీ తెలంగాణ తల్లిని అవమానిస్తే ఊరుకోమన్నారు.

# 1.20 లక్షల రైతు ఖాతాల్లో

## జమకాని రుణమాఫీ

(మొదటి తరువాయి)

మీడియాతో మాట్లాడారు. 2014 తర్వాత భాజపా ఎప్పుడూ రుణమాఫీ గురించి మాట్లాడలేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆ పార్టీ రైతుల కోసం ఎలాంటి మంచి పనులు చేయలేదని విమర్శించారు. 1.20 లక్షల రైతు ఖాతాలకు ఆధార్ నంబర్లు సరిగా లేవు. అందుకే వారికి రుణమాఫీ జరగలేదు. వాటిని సవరించడానికి పక్రియ మొదలుపెట్టాం. ప్రతి మండలంలో మండల వ్యవసాయాధికారులకు బాధ్యతలు అప్పగించాం. వారు రుణమాఫీ కానీ రైతుల వివరాలను తీసుకొని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే రుణమాఫీ చేస్తాం. కొన్ని ఖాతాల్లో వివరాలు సరిగా లేకపోవడం, రేషన్‌కార్డులు లేకపోవడం వల్ల రుణమాఫీ జరగలేదు. మండల వ్యవసాయాధికారులు ఈ సమస్యలను పరిష్కరిస్తారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు కచ్చితంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది. ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందని మంత్రి తెలిపారు. డిసెంబర్‌లో రుణమాఫీ చేస్తామని చెప్పి జూలైలోనే రుణమాఫీ మొదలు పెట్టామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారికి త్వరలో రుణమాఫీ చేస్తామన్నారు. లక్షా 20 వేల మంది రైతులు ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారని.. లక్షా 61 వేల రైతుల ఆధార్ కార్డుల్లో, అకౌంట్స్‌లో పేర్లు తప్పులు ఉన్నాయన్నారు. 4 లక్షల 83 వేల మందికి రేషన్ కార్డుల్లో తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. 8 లక్షల అకౌంట్స్ రెండు లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్నారని.. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు పై అమౌంట్ కడితే వెంటనే రుణమాఫీ అవుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ రుణమాఫీ టోటల్ ఫెయిల్యూర్ అని.. నాడు కేసీఆర్ చేసిన రుణమాఫీ రైతుల బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఒక తప్పుడు వాదనతో రైతుల్లో ఆందోళన కలుగజేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా దేశంలో ఎక్కడా, ఎప్పుడు, ఏ రాష్ట్రం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్‌లో వ్యవసాయం గురించి అనేక అంశాలపై మాట్లాడానని.. బీజేపీ రైతు రుణమాఫీ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని.. రైతుల మేలు కోసం ఒక్క స్టెప్ కూడా బీజేపీ తీసుకోలేదని మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ సర్కారు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిందన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేశామని.. మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. పంట నష్టం జరిగితే రైతులకు బీఆర్ఎస్ ఒక్క పైసా ఇవ్వలేదని.. నాడు అనేక ఆందోళనలు చేశామని మంత్రి తెలిపారు. ఈ పంట నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టపరిహారం తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ రైతులను మోసం చేసిందని. రైతుల జీవితాలను నాశనం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు తీసుకున్న రుణం వడ్డీ మొత్తం మేము మాఫీ చేశామన్నారు. గతంలో ప్రజల ఆస్తి ఓఆర్ఆర్‌ను అమ్మి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. 2018లో రైతు రుణమాఫీలో అనేక ఫిర్యాదులు వస్తే వాటి పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వెల్లడించారు. రైతులను మోసం చేయడం బీఆర్ఎస్‌కు అలవాటు అని.. అధికారంలో ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్‌కు ఇది అలవాటేనంటూ ధ్వజమెత్తారు. రెండు లక్షల కంటే ఎక్కువగా రుణం ఉన్న వారు వెంటనే పైన డబ్బులు బ్యాంకులకు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందన్నారు. మోసపూరిత బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దంటూ వ్యాఖ్యానించారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. రుణమాఫీ విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. ఈ సారి నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది.

### కొన ఊపిరితో ఉండగా

# వైద్యురాలిపై అత్యాచారం

(మొదటి తరువాయి)

గాయాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. బలవంతంగా లైంగిక దాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు.ఆ సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయని సామాచారం.. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా.. ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. సెమినార్ హాల్‌లోని పోడియం దగ్గర ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు



(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా బాలికలతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు.. వారితో కలిసి సరదాగా పండుగను జరుపుకున్నారు. ప్రధాని మోడీకి చిన్నారులు రంగు రంగుల రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ప్రధాని మోడీ.. రాఖీ వేడుకలకు సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఎక్స్ లో షేర్ చేశారు.. తన యువ స్నేహితులతో కలిసి రక్షా బంధన్‌ని జరుపుకున్నందుకు సంతోషంగా ఉందంటూ.. ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# కాంగ్రెస్ అంటేనే మోసం

(మొదటి తరువాయి)

బీజేపీలోకి వస్తే.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్తారా అని ప్రశ్నించారు.వాళ్లకైనా ఏదో ఒక పార్టీ ఉందని.. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏ పార్టీలు లేవని విమర్శలు చేశారు. కేటీఆర్ బతుకు ఎటూ కాకుండా పోతుందని ఎద్దేవా చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటుందని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్దాంతాలు ఒక్కటేనని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# రుణమాఫీ కాలేదంటే అరెస్ట్ చేస్తారా



(మొదటి తరువాయి)

వాయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ (30 ంఇబి) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రో÷–డడెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడించారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎ÷–లాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథ
# తెలుగు విశ్వవిద్యాలయం పేరు పెట్టాలి

**-డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షుడు, సోమనాథ కళా పీఠం**





**డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షులు సోమనాథ కళాపీఠం పాలకుర్తి, జనగామ జిల్లా ఫోన్: 944016321**

**పాలకుర్తి, తరంగాలు**

తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రంగ 1985 డిసెంబర్ 2 నాడు ప్రారంభమైంది. తెలుగు భాష, చరిత్ర, సంస్కృతి, కళలు అధ్యయన, అధ్యాపనలతో పాటు, పరిరక్షణ, పరిశోధనలు ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైన సంస్థ ఇది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు తెలుగు అకాడెమీ మినహా అన్ని అకాడెమీలను రద్దు పరచి ఆ ఊరుమ్మడి బాధ్యతలు నిర్వహించటానికి ఏర్పరచిన బృహత్ సంస్థ తెలుగు విశ్వవిద్యాలయం. ఉమ్మడి రాష్ట్రంలోని వేరు వేరు చోట్ల దీనికి ప్రత్యేక విభాగాలతో కూడిన ప్రాంతీయ పీఠాలు ఉన్నయి. 1998లో ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఈ విశ్వవిద్యాలయం పేరును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా మార్పు చేసింండ్రు. ఆ మార్పు ఎవరు అడుగక పోయినా, ఎవరికీ ఇష్టం లేకపోయినా, అధికారంలో ఉన్న వారి అభీష్టం మేరకు అట్లా జరిగి పోయింది. దానితో సాధారణ జనం తెలుగును మింగి కేవలం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం అనటం దాకా పోయింది. తేరుకున్న తెలుగు అభిమానులు మొదటి వలె తెలుగు విశ్వవిద్యాలయం, లేదా పి ఎస్ తెలుగు విశ్వవిద్యాలయం అనటం అలవాటు చేసుకొన్నరు. పి ఎస్ కు తెలుగు అభిమానులు ఇచ్చుకున్న పూర్తి రూపం పాల్కురికి సోమనాథ. తొలి తెలుగు కవి పాల్కురికి సోమనాథుడు. సోమనాథుని కంటె పూర్వం దాదాపు అందరూ అనువాద కవులే! అన్నీ సంస్కృత భూయిష్ట అనువాద రచనలే! జన వ్యవహారంలోని జాను తెలుగుకు కావ్య గౌరవం కలిగించి, దేశి ఛందస్సులను దేదీప్యమాన పరచి, సామాన్యులను కథా నాయకులుగా చేసి, స్వతంత్ర రచనలు కూర్చిన అసమాన కవి పండితుడు సోమనాథుడు. బసవ తత్వాన్ని ఆలంబన చేసుకొని సర్వ మానవ సమానత్వం ప్రబోధించిన సామాజిక విప్లవ కవి ఆయన. తెలుగు, కన్నడ, సంస్కృతాలతో పాటు, దాక్షిణాత్య భాషల గురించి తెలుసుకోవాలన్నా, సామాజిక, శాస్త్ర విజ్ఞాన పరిజ్ఞానం గ్రహించాలన్నా, మధ్య యుగాల చరిత్ర, సంస్కృతి అర్థం చేసుకోవాలన్నా పాల్కురికి సోమనాథుడే ఏకైక ఆదరువు. సోమనాథునితో సమానమైన కవి ఇంతవరకు లేడు, రాబోడు. సి పి బ్రౌన్, బండారు తమ్మయ్య, దివాకర్ల వెంకటావధాని, చిలుకూరి నారాయణరావు, తిమ్మావజ్జల కోదండరామయ్య, తిరుమల రామచంద్ర, ముదిగొండ శివప్రసాద్, వేణుముద్దల నరసింహారెడ్డి వంటి పండిత ప్రకాండులెందరో నిగ్గు తేల్చిన నిజాలు ఇవి. పోతన, వేమన, అన్నమయ్యల మీద సోమన ప్రభావం ఉన్న విషయం కూడా అందరికీ తెలుసు. ఆ కాలం నుంచి అత్యాధునికుల వరకు సోమనాథుని ఆరాధించని వారు లేరు, ఆయన గురించి వ్రాయని వారు లేరు. తెలుగు విశ్వవిద్యాలయం పక్షాన ఉపాధ్యక్షులు సి నారాయణరెడ్డి సోమనాథుని రచనలను అచ్చు వేయించింండ్రు. ప్రచురణల విభాగం సంచాలకులు జయధీర్ తిరుమలరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నరు. పేర్వారం జగన్నాథం 1994లో మూడు రోజుల పాటు పాలకుర్తి గ్రామంలో సోమనాథుని అష్టశత జయంతి ఉత్సవాలు నిర్వహించింండ్రు. పాలకుర్తిలో సోమనాథుని శిలా విగ్రహం ప్రతిష్ఠ చేయించింండ్రు. ఎన్ గోపి సోమనాథునిచే ప్రభావితుడైన వేమన మీద సాధికార పరిశోధన చేసిన వ్యక్తి. ఎస్ వి సత్యనారాయణ విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బహిరంగ ప్రకటన చేసిన అభిమాని. అనుమాండ్ల భూమయ్య పాల్కురికి సాహిత్య పీఠం ఏర్పాటు చేసి బృహత్ వ్యాస సంకలనాన్ని అచ్చు వేయించింండ్రు. ఆపద్ధర్మ ఉపాధ్యక్షులుగ పనిచేసిన కొంక యాదగిరి తెలుగు అకాడెమీ ద్వారా సోమనాథునిపై గ్రంథాలు వ్రాయించింండ్రు. తంగెడ కిషన్ రావు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు సూచిస్తూ ప్రభుత్వానికి తీర్మానం పంపింండ్రు. బయట విశ్వవిద్యాలయాలలోను, వ్యక్తులు, సంస్థల ద్వారా సోమనాథుని మీద గణనీయ పరిశోధనలు జరిగినయి. వెల్దండ నిత్యానంద రావు ఈ పరిశోధనల మీద ఒక బిబ్లియోగ్రఫి విడుదల చేసింండ్రు. బసవ సంక్షేమ సమితి, ఓం నమః శివాయ సాహిత్య సాంస్కృతిక పరిషత్తు సోమనాథుని సాహిత్యాన్ని ప్రచురణ చేస్తున్నయి. అక్కిరాజు రమాపతి రావు, రవ్వ శ్రీహరి వంటి పండితులు సోమనాథుని రచనలను వచనంలో వ్రాసింండ్రు. కాకతీయ విశ్వవిద్యాలయం, జోగిపేట ప్రభుత్వ కళాశాల సోమనాథుని మీద గొప్ప సదస్సులు నిర్వహించి పరిశోధనా పత్రాలను పుస్తకంగా తెచ్చినయి. వే న రెడ్డి గారి పరిశోధనను కసిరెడ్డి వెంకటరెడ్డి, అంపశయ్య నవీన్, దహగం సాంబశివరావు, గన్నమరాజు గిరిజామనోహర్ బాబు అచ్చు లోనికి తెచ్చింండ్రు. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో "తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు" అని ద్వానా శాస్త్రి చేసిన ప్రతిపాదన ఉద్యమానికి ఊతాన్ని ఇచ్చింది. జూకంటి జగన్నాథం ఈ అంశాన్ని నెత్తి కెత్తుకున్నరు. అందెశ్రీ, గోరటి వెంకన్న, దేశపతి శ్రీనివాస్, పిల్లలమర్రి రాములు వ్రాసిన పాటలు ఉర్రెత్తించినయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం సోమనాథుని జన్మస్థలం పాలకుర్తిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచటానికి చర్యలు చేపట్టింది. పాలకుర్తిలో సోమనాథుని భారీ శిలా విగ్రహాన్ని చేయించి పెట్టింది. సోమనాథుని తెలంగాణ ఆదికవిగా ప్రకటించింది. తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం, వరంగల్ రచయితల సంఘం, ఇతర వ్యక్తులు, సంఘాలు చేస్తున్న విజ్ఞాపనల పట్ల సానుకూలంగా స్పందించింది. తెలుగు విశ్వవిద్యాలయం రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 10 లో ఉన్నది. అవశేష ఆంధ్రప్రదేశ్ లో రెండవ విడత ప్రభుత్వం విభజన పట్ల ఆసక్తి కనపరచ లేదు. రాష్ట్ర విభజన జరిగి 10 సంవత్సరాలు పూర్తి అయినయి. ఇప్పుడు విశ్వవిద్యాలయం విభజన తప్పదు. అవశేష అంధ్రప్రదేశ్ వాటాకు వచ్చిన దానిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే కొనసాగించు కొంటది. వలస పాలన గుర్తులు వదిలించు కోవటానికి పేరు మార్చు కోవలసిన అవసరం తెలంగాణకు తప్పది. ఈ పరిస్థితులలో 2024 ఆగస్ట్ 2 న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పుపై అసెంబ్లీలో చేసిన ప్రకటన తెలంగాణ ఉద్యమకారులను ఆశ్చర్యానికి గురి చేసింది. అందరికి ఆమోదం అయితె సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకుందామని ముఖ్యమంత్రి ప్రకటన సారాంశం. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ వైతాళికుడే! ఒక విశ్వవిద్యాలయంకు పేరు పెట్ట తగిన వ్యక్తియే. కానీ, అది తెలుగు విశ్వవిద్యాలయానికి మాత్రం కాదు. పాలమూరు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు తగినట్టు ఉంటది. తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు తప్ప మరేదీ పొసగదు.

## మా కులస్తుల ఫ్లెక్సీ చించిన వారినీ గుర్తించి చర్యలు తీసుకోవాలి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీమైసమ్మ గుడి దగ్గర ఆదివారం బోనాల పండుగ సందర్భంగా కాలనీ పెద్దల సమక్షంలో బోనాల పండుగను నిర్వహించుకోవాలని అందరం కలిసి నిర్ణయించుకున్నాం. మాదిగ కులస్తుల మైన మేము బోనాల పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు కొమ్ము శ్రీను, మరి కొందరి మా కులస్తులతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని కొంతమంది కాలనీవాసులు అయిన సూరోజుఉపేందర్, పసుపులేటిరాము, పతాని కృష్ణ, నక్క శ్రీను వారు మీరు ఇక్కడ ఫ్లెక్సీ పెట్టకూడదు వేరే దగ్గర పెట్టుకోండి అంటూ నాన దుర్భాష లుఆడి మేము ఏర్పాటుచేసినఫ్లెక్సీని కాలనీ కౌన్సిలర్ భర్త అయిన సాధినేని శ్రీనివాసరావు ప్రోత్సాహంతో ఫ్లెక్సీని చింపి వేశారని అనుమానం ఉందని వారు అన్నారు.ఫ్లెక్సీని చింపమని ప్రోత్సహించిన, చింపిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన వారిలో మహారాజుల సేవ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పిచ్చయ్య, భాస్కర్, కోటి,నాగయ్య,ప్రశాంత్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు



**తరంగాలున్యూస్-నర్సింహులపేట**

నర్సింహులపేట నూతన ఎస్సై గా వచ్చిన ఎం. సురేష్ ను మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బండి రమేష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ వార్డు సభ్యుడు అంకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కర్క నాగరాజు కు రాఖీ కట్టిన విజయారెడ్డి

**కూకట్ పల్లి తరంగాలు**



రాఖి పండుగను పురస్కరించుకొని ఈరోజు టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పి.విజయారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, అనంతరం విజయారెడ్డి కర్క నాగరాజుకు రాఖి కట్టారు. విజయారెడ్డి అక్క ఆశీస్సులు తీసుకున్న కర్క నాగరాజు మాట్లాడుతూ సోదరుడు సోదరి మధ్య బంధం విడదీయరానిదని ఇది ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ బలంగా పెరిగే ప్రేమతో వారి హృదయాలను బంధించే తంతు అని తోబుట్టువుల ప్రేమ ఉత్తమమైన ప్రేమ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకన్న,శ్రీకాంత్ యాదవ్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో రాఖీ వేడుకలు


**తరంగాలు/ పాలేరు ఆర్సి:-**



రాఖీ పౌర్ణమి వేడుకలు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలువురు మహిళలు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాఖీ వేడుకల్లోనూ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాఖీ వేడుక జరుపుకుంటున్న సోదరసోదరిమనులకు పండుగా శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది అంటు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కోలాకత్తలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య చేసిన దుండగులపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన కలకత్తాలో ఆరెంజి కర్ మెడికల్ కాలేజీ హాస్పటల్ నైట్ డ్యూటీలో ఉన్న ఓ మహిళ వైద్యురాలని అత్యాచారం చేసి హత్య గావించారు. అవమానకరంగా ఘటనపై దేశవ్యాప్తంగా అన్ని వైద్య మరియు ఆసుపత్రులలోని వైద్య విద్యార్థులు డాక్టర్లు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఒకరు ఇద్దరు వ్యక్తుల ప్రమేయం కాకుండా కాలేజీలో ఉన్న స్థానంలో ఉన్న అధికారులు సంఘం వ్యతిరేక శక్తులు కలిసి సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ సంఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని వైద్యులకు సెక్యూరిటీ ప్రొటెక్షన్ యాక్షన్ కింద సిపిఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు పల్లె వెంకన్న బోళ్ల శ్రీనివాసు బీరకాయల మల్లేశం సుధగాని వెంకన్న జీవకలపల్లి పాండు బోలగాని అశోకు పల్లె శీను రేపు పాండు బీరకాయ నరసింహులు సిద్దుల కుమారస్వామి ఎండి గుంశీ బీరకాయ పోచయ్య గట్టి కొప్పుల శ్రీధర్ ఎండి అజీ మస్తాన్ దామరి నరసింహ బీరకాయల పరుశరాములు బి ధనంజయ కె నరసింహ బి యాదయ్య ఎల్ బుచ్చయ్య రాజయ్య పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బలహీన వర్గాలకు క్షమాపణ చెప్పాలి

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**




**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

తెలంగాణ భవన్లో పత్రికా సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బుడిద బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో పాల్గొన కపోవడం బడుగు బలహీన వర్గాలను అవమానపరిచినట్టే వారి షెడ్యూల్ లో సమయం ఇచ్చి కూడా కార్యక్రమానికి రాకపోవడం , బడుగులను వదిలిపెట్టి క్షత్రియుల సభకు వెళ్ళిండు ఇది ఎంతవరకు సమంజసం. మీకు ఒక మహనీయునికి కనీసం ఒక దండ వేయని నువ్వు బలహీనవర్గాలకు క్షమాపణ చెప్పాలి. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నకు ట్యాంక్ బండుపై విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలము మరియు మూడు కోట్ల రూపాయలు కేటాయించారు. కనీసం ప్రభుత్వం దాని ఊసే లేదు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జనగామ జిల్లాను పాపన్న జిల్లాగా మారుస్తామని చెప్పింండ్రు, కనీసం ఆ మహనీయుని గురించి కూడా ఒక మాట కూడా చెప్పలేదు. ఇది తెలంగాణ ప్రజలకు అందరికీ అవమానకరమని బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు.

# మృతురాలి కుటుంబానికి 5000 లు ఆర్థిక సహాయం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుంప ఇదయ్య కూతురు రేణుక అనారోగ్యంతో సోమవారం రోజు చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కోప్పుల హరిదీప్ రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య,కర్రే అయిలయ్య,నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, బూడిద మహేష్,గ్రామ నాయకులు కర్రే మల్లయ్య, గుండ కోటి లింగం, దుంప శివయ్య, దుంప రవి, సుధగాని లక్ష్మీ నరసయ్య పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి రాఖీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామానికి చెందిన ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ చైర్మన్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ కూతురు సోమవారం రోజు రాఖీ పౌర్ణమి సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల పెన్నిధి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం కి రాఖీ కట్టి
# శుభాకాంక్షలు తెలిపిన బండ్రు శోభరాణి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభరాణి సోమవారం రోజు రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వారి నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ కి
# రాఖీ కట్టిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**తరంగాలు న్యూస్-నర్సింహులపేట** రాఖీ పండుగను పురస్కరించుకొని పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ సభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ కి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టారు. సోమవారం రోజు అసెంబ్లీలో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

# ఆగస్టు 21న జరుగు భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**-ఖమ్మం జిల్లా మాలమహానాడు పిలుపు.**
**మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య .**




**తరంగాలు /ఖమ్మం టౌన్** ఖమ్మం జిల్లా మాల మహానాడు మరియు నగర మాల మహానాడు కమిటీల నాయకులకు ,కార్యకర్తలకు ,మాల ,కుల బంధువులకు ,ఆత్మీయులకు, సమస్త మాల జాతికి తెలియజేయునది. ఆగస్టు 21 వ తారీకు నాడు ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని పునర్ పరిశీలించాలని, కోరుతూ దేశవ్యాప్తంగా బందును ప్రకటించడం జరిగింది. ఈ బందును మాల సామాజిక వర్గం మొత్తం కూడా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు గా పాల్గొని 341 ఆర్టికల్ ను యధా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ,మాల జాతి బుజాస్కందాల మీద ఉన్నది .జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు ను విజయవంతం చేయుటకు అన్ని మండల కేంద్రాలలో జిల్లా సెంటర్లలో అన్ని రకాల వ్యాపార సంస్థలను ,దుకాణాలను ,సూపర్ మార్కెట్ షాపులను ,అన్నిటిని బందు పెడుతూ స్తంభింప చేయాలిని కోరుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది.ఈ బందును విజయవంతం చేయుటకు ఉదయం నుండే బందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది జిల్లాలో ఉండబడినటువంటి అన్ని వర్గాల వ్యాపారస్తులు ,పారిశ్రామికవేత్తలు ,విద్యాసంస్థల ,కరస్పాండెన్స్ ,ప్రిన్సిపాల్స్,,ప్రైవేట్ ,వైద్య రంగాల సంస్థల మేనేజ్మెంట్స్, వారందరూ కూడా సహకరించాలని బందును పాటించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విజ్ఞప్తి చేస్తుంది.

## కుత్బుల్లాపూర్ మాజీ
# ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మహిళలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, మహిళల రక్షణ, సంక్షేమం, సాధికారత విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీపడరని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.

## నాంచారిపేటలో ఘనంగా
# కామరతు బీరప్ప బోనాలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో కామరతు దేవి బీరప్ప దేవుడు అక్క మాంకాలమ్మ మరియు బుగ్గ పోచమ్మలకు ఘనంగా మహిళలందరూ బోనాలు చేయడం జరిగింది. దేవాది దేవతలకు పట్టుచీరలు దోతులు దేవుళ్ళకు కట్టించి ఒడిబియాలు పోయడం జరిగింది. దేవాది దేవతలకు నైవేద్యాలు సమర్పించి ఘనంగా బోనాల పండుగ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ బచ్చ సిద్దయ్య సొల్లోజు బచ్చ పార్వతాలు కప్ప సత్తయ్య బచ్చ గణేష్ వెంకన్న బీరు మల్లయ్య మహేందర్ సందీప్ మహేందర్ నరేష్ తాజా మాజీ ఉపసర్పంచ్ కప్ప మల్లేశం బచ్చ శ్రీశైలం బచ్చ శ్రీధర్ శీను శ్రీనివాస్ రమేష్ మహేందర్ గౌరెల పెంపక దారుల సహకార సంఘం అధ్యక్షులు కానగంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన**
**-కౌసల్యదేవి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చల్ల మధుకర్ రెడ్డి**



**తరంగాలున్యూస్- నర్సింహులపేట** ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారంగా గతంలో అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందిన గ్రామ శివారు రూపుల తండకు చెందిన గుగులోత్ వీరమ్మ కు 60000 సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి కింద డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా వారికి గ్రామ కాంగ్రెస్ నేతల సమక్షంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి బాధితులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదూకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీల కచ్చితంగా సేవ కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఉద్దేశం అని ప్రతి ఒక్కరికి ఎలాంటి శత్రువు బేధాలు లేకుండా ప్రజా పాలన ద్వారా అభివృద్ధి పథకాలు తీసుకొస్తామని వారు అన్నారు. ఏ సమస్య వచ్చినా గ్రామంలో పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉంటారని అందరికీ అభివృద్ధి ఫలాలు అందిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో గడ్డి రాంరెడ్డి, గంగాధరి సత్తయ్య, లింగారెడ్డి, మహేష్ కుమార్, కొత్త మధు, బీకు నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయంలో కుటుంబ సమేతంగా
# పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం రోజు ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో గల సంతోషిమాత గుడికి రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. గుడి పూజారి వేదాటి రామన్న శర్మ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు కుంకుమార్చన మరియు పూజా కార్యక్రమాలు చేసి సంతోషిమాత అమ్మవారి కృప మీ మీద ఎప్పుడూ ఉండాలని దీవించడం జరిగినది. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీ పండుగ సందర్భంగా ఐలన్నకి రాఖీలు కట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలేరు ఒకటో వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునిత శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, అనిత, లక్ష్మి, నిర్మల, వెంకటస్వామి, కూళ్ల నరసింహులు, ఊట్కూరి సురేష్ గౌడ్, మల్లెల శ్రీకాంత్, సతీష్, అనిల్, భాస్కర్, జాంగిర్, ఆంజనేయులు, నరేందర్, ఎండి బాబా, మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతుల పై అక్రమ కేసులు





**-ఈ ప్రభుత్వనియంత పాలనకు నిదర్శనం**

**-బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**

తమకు రుణమాఫీ లభించలే దని, తమకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రై తులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు కేసులు నమోదు చే శారు. దీంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేశారు. రుయ్యడి గ్రామ రై తుల మీద అక్రమ కేసులు పెట్ట డం కాదు ఈ ప్రభుత్వానికి సో యి ఉంటే, ఈ ప్రభుత్వానికి రై తుల మిద ప్రేమ ఉంటే రైతు ల కు రుణమాఫీ చేయాలి కానీ రై తు రుణ మాఫీ కానీ రైతులు ప్ర భుత్వాన్ని నిలదీస్తే అక్రమ కే సులు పెట్టడం అంటే ఈ ప్రభు త్వ నియంత పాలనికి నిదర్శ నం అని విమర్శించారు. రైతు రుణ మాఫీ కానీ రైతులు సిఎం రేవం త్ రెడ్డి శవయాత్ర నిర్వ హించిన రైతులపై కేసులు పెట్టి న రైతుల కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతుల తో కలిసి మాట్లాడుతూ అమాయక రైతు ల మీద కేసులు పెట్టడం సరికా దని, ఈ ప్రభుత్వానికి రైతుల మీద చిత్త శుద్ధి ఉంటే రైతులకు సంపూర్ణ రుణమాఫి చేసి రైతు లతో పాలాభిషేకం చేయించు కోవాలి కానీ కనీసం 40% మం ది రైతు లకు కూడా రుణమాఫీ చేయ కుండా ఆందోళనకు దిగి న రైతు లపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ఆ యన ప్రశ్నించారు. రైతు పాసు బుక్కు ప్రామాణికంగా రుణ మాఫీ చేయాలి కానీ కుటుంబా నికి రూ 2 లక్షలు అని చెప్పి ఇంకా అనేక మంది రైతులకు లక్షా ఇరవై వేలు ఉన్న రైతుల కు కూడా రుణమాఫీ కాలేదు అని అన్నారు. తమకు కూడా రుణమాఫీ చేయాలని శాంతి యుతంగా నిరసన తెలుపుతు న్న రైతులపై ఈ ప్రభుత్వం అక్ర మ కేసులు పెట్టడాన్ని తాము ఏ మాత్రం సహించమని అన్నా రు. రైతుల మీద కేసులు పెడితే రైతు ఉద్య మానికి కూడా సిద్ధం గా ఉన్నా మని హెచ్చరించారు.

# రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన

**-అన్నదాతలకు రుణమాఫీ ఉపశమనం జరిగేనా? బ్యాంకులో డబ్బులు జమ అయ్యేనా?**

**-స్పష్టమైన నిబంధనలు ఏవి?**

**-రుణ విముక్తి కోసం రైతుల నిరసన**

**-సగం మందికే సంబరాల?**

**-రుణ మాఫీ కోసం రైతుల ఎదురుచూపులు**



**బోథ్, తరంగాలు**

బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో ని రైతులు రుణమాఫీ చేయాలని స్థానిక బస్టాండ్ వద్ద సోమవారం తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఎటువంటి కొర్రీలు విధించకుండా ఆంక్షలు లేకుండా త్వరగా రుణమాఫీ చేసి అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులుగా తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల బాధలను అర్థం చేసుకొని ఎటువంటి కారణాలు పేర్కొనకుండా వీలైనంత త్వరలో ఎటువంటి కాలయాపన చేయకుండా రుణమాఫీ చేసి పుణ్యం కట్టుకోవాలని వేడుకున్నారు. అలాగే రుణమాఫీ ప్రక్రియ మొదలుపెట్టి నెలలు గడుస్తున్న మూడు వీడుతాలు గా ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించినప్పటికీ నేటికీ చాలామందికి ఒక విడుత మాఫీ గాని పరిస్థితి అని తెలిపారు. ఇక పూర్తిస్థాయి రుణమాఫీ దేవుడు ఎరుగు అక్కడక్కడ కొందరికి మాత్రమే రుణమాఫీ జరిగే ఉండవచ్చని చెప్పారు. ఏదేమైనా ఇకమీదట తమకు రుణమాఫీ నుండి విముక్తుల్ని చేయాలని తాము పంటల పెట్టుబడి కి ఖర్చులు పెట్టలేని పరిస్థితిలో అనేక బాధలను కష్టాలను అనుభవిస్తున్నామని తమ పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం రుణమాఫీ చేసి తమను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం భూమిపట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేసి దాని నుండి విముక్తిని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దన్నూర్ బి గ్రామ రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి పర్యావరణాన్ని రక్షించాలి

**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నేను నా మిర్యాలగూడలి కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సూర్య తేజ రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నారుతామని ముందుకు వచ్చారు .. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది .. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనురాగ బంధానికి ప్రతీక రక్షబంధన్

**-రాయపూడి భవాని**





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని వాసవి మాత అమృత హస్తం డిస్టిక్ ఇంచార్జ్ పిఆర్ఓ సిల్వర్ స్టార్ కేసీజిఎఫ్ రాయపూడి భవాని అన్నారు సోమవారం రక్షాబంధన్ వేడుకలు మిర్యాలగూడ షాబునగర్ లో ఆమె తమ్ముడు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పిల్లలు యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది అన్నాచెల్లెళ్ల మధ్య అనురాగ బంధానికి ఈ పండగ సోదరులు మరియు సోదరీమణుల, ప్రేమానుబంధాలను మరింత బలపరుస్తుందన్నారు రాఖీ పండగ ద్వారా ప్రతి సోదరీ తన సోదరుడి భద్రత కోసం రాఖీ కట్టడం సోదరుడు తన చెల్లిని అన్ని విపత్తుల నుండి రక్షించడానికి ప్రతిజ్ఞ చేయడం సాంప్రదాయమని వివరించారు ఈ సందర్భంగా స్నేహం సోదరాభిమానాన్ని ప్రోత్సహించేందుకు రక్షాబంధన్ వంటి పండగలు అవసరమని ఇటువంటి కుటుంబ బంధాలను మరింత ప్రతిష్టం చేస్తాయని ఆయన అన్నారు కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరికీ మిఠాయిలు పంచి పండగ ఆనందాన్ని మరింత పెంచారు.

## అధికారులపై మండిపడ్డ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



**తరంగాలు/ పాలేరు ఆర్సి:-**

తిరుమలయపాలెం ప్రజావాణిలో హాజరుకాని తిరుమలాయపాలెం కార్యదర్శి ని సస్పెండ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి ప్రజలకుఅధికారులు జవాబుదారీగా పనిచేయాలి. ప్రజావాణి లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తు లను వెంటనే పరిష్కారం చూపాలి.. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. తిరుమలయపాలెం ప్రజావాణిలో ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ సమయానికి హాజరు కానీ యంపీడివోపై హగ్రహం.

## అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రక్షాబంధన్ పండుగ వేడుకలు రామ్నగర్ కాలనీలో నీ నివాసంలో ఘనంగా నిర్వహించారు. సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ అనుబంధాలు చిరకాలం నిలిచేలా అన్ని వేళలా తోడుగా ఉండేలా జరుపుకునే వేడుకే రాఖి పండగ అని అన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాఖీ కట్టిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

రాఖీ పండుగను పురస్కరించుకుని పంచాయితీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సితక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టారు. సోమవారం రోజు అసెంబ్లీలో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సితక్క రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

## బదిలీపై వెళ్తున్న ఏ ఈ ఓ ని ఘనంగా సన్మానించిన రైతులు



**బోథ్, తరంగాలు**

బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిణి హర్ష జూయి ఇటీవల బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం గ్రామ రైతులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించిరు. దీనితో వారు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఏఈఓ వ్యవసాయపరంగా రైతులకు సూచనలు సలహాలే కాకుండా పంటల విషయంలో సందేహాలను నివృత్తిని చేసేవారని తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయ పంటల విషయమై మార్గదర్శకం చేసేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ వి డి సి కమిటీ సభ్యులు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి దుర్గకు సీఎం రేవంత్ రెడ్డి బాసట




**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**

తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గా వి ష యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అనాథ మిగిలి పోయిన బాలికకు అన్ని విధాల అండ గా ఉండాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ను ఆదేశించారు. నిర్మల్ జిల్లా తానూరు మండలం బెల్తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మ హిళ గంగామణి (36) గత శని వారం రాత్రి ఆత్మహత్య చేసుకో గా ఆమె ఏకైక కుమార్తె దుర్గా అనాధగా మిగిలిపోయింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులు లేక పోవడంతో బిక్షాటన చేసి తల్లి అంత్యక్రియలు గ్రామస్తుల తో కలిసి నిర్వహించింది. ఈ విష యం రాష్ట్ర, కేంద్ర మంత్రుల దృ ష్టికి కూడా వెళ్ళింది. దీంతో తె లంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించారు. బాలిక దుర్గా కు విద్యా, వైద్యం ఇతర అవసరాలకు అండగా నిలవా లని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభి లాష్ అభినవ్ ను ఆదేశించా రు. ముఖ్యమంత్రి ఆదేశాల మే రకు బాలిక దుర్గా కు ఉచిత వి ద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలె క్టర్ వెల్లడించారు. వైద్యం ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వా టిని కూడా వెంటనే పరిష్కరి స్తామని తెలిపారు.

# 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు

**-దాగురే చిత్రపటానికి పూల మాల వేసి జెండా ఎగరేసిన ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు గంధం నాగరాజు/(చక్రి )**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ లో 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు స్థానిక రౌండ్ వద్ద గల చక్రి స్టూడియో దగ్గర నూతన అధ్యక్షుడు గంధం నాగరాజు ఆద్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమం లో భాగంగా ఫోటో గ్రాఫర్ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షుడు కాలంగి బ్రహ్మ పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ పతాక ఆవిష్కరణ చక్రి చేతుల మీదుగా చేయడం జరిగింది. అనంతరం అందరు స్వీట్లు పంచుకుని శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చక్రి, ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, కోశాధికారి చేరుపల్లి నాగార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఎలియస్ సీనియర్ ఫోటో గ్రాఫర్లు, సిలివేరు వెంకన్న, వసంత చారి, ఎండి యూసుఫ్, గుగులోతు పాండు, పగిళ్ళ వెంకన్న, మనోహర్ స్టూడియో అంజయ్య, చింతకాయల నగేష్, అభినవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జలనీల రాజశేఖర్, కట్ట సంతోష్ రెడ్డి, దనుంజయ్ రెడ్డి ,జెన్నీ, తిరుమల స్టూడియో శ్రీను, మరియు కమిటీ సభ్యులు పోషమ్ శివ, ఎం డి. సద్దాం హుస్సేన్. మిడతపల్లి మధు, తూముల రవి, ఏడుకొండలు, సురేష్ ,లావురి చందు, బంటు శ్రీనాథ్, బురి నాగరాజు, అనర్సింహ, కార్తీక్, రఫీ, సల్ల ఈశ్వర్, బంటు సాయి, నక్క దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ఆదిలాబాద్ జిల్లాలో
# కొనసాగుతున్న రైతుల ఆందోళన

**-రుణమాఫీ జరగలేదని రోడ్డు పై ముళ్ళ పొదలు వేసి రైతుల ని రసన**



**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**

రైతు రుణమాఫీ లో అనేక అక్ర మాలు జరిగాయని అనేక మం ది అర్హులైన రైతుల రుణాలు మాఫీ కాలేదని, తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపి స్తూ రైతులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు ఆదిలాబాద్ జి ల్లాలో కొనసాగుతూనే ఉన్నా యి. తమకు రుణమాఫీ చేయా లని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనలు చేపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు న్న రైతు రుణమాఫీలో అనేక మంది రైతుల కు చెందిన రుణా లు మాఫీ కాలేదు. దీంతో మాఫీ కానీ రైతులు రోడ్డెక్కి ఆందోళన కు దిగారు. రైతులందరి రుణా లను మాఫీ చేయాలని డిమాం డ్ చేస్తూ రైతులు రోడ్డెక్కి నినదీ స్తున్నారు. సోమవారం జైనథ్ మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని, రుణమాఫీపై స్పష్ట మైన హామీ ఇవ్వాలని ముళ్ళ పొదలను రోడ్డుపై వేసి నిరసన తెలిపారు. ఆ సమయంలో అ టు నుండి వెళ్తున్న బీ ఆర్ ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సైతం రైతులకు మద్దతుగా ఈ ధర్నాలో కూర్చున్నాడు. రైతుల పక్షపాతి గా వ్యవహరిస్తున్న రే వంత్ రెడ్డి తక్షణం సీఎం పదవి నుండి తొలగిపోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వందలాది వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డుకిరువైపులా కొద్దిసేపు రవా ణా పూర్తి స్తంభించిపోయింది. దీంతో పోలీసులు కల్పించుకొని రైతులను మెప్పించి ఆందోళన ను విరమింపజేశారు.

## 22 తేదీ నాడు ఏజెన్సీ బంద్ కి పిలుపు



**ఉట్నూర్ తరంగాలు**

నిరుద్యోగుల పోరు బాట గిరిజన సలహా కమిటీ ఏర్పాటు చేసి ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని జీవో నంబర్ 3 కి బదులు ఒక ఆర్డినేషన్ జారి చేసి 100% రిజర్వేషన్ 5థ్ షెడ్యూల్ లోని ఏజెన్సీ ప్రాంతాన్నికి చెందిన నిరుద్యోగులకు న్యాయం చేయాలనే ఏకైక డిమాండ్ తో నిరుద్యోగుల పోరాటం మొదలైందని నిరుద్యోగుల ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు సుమెష్ పేర్కొన్నారు. హర్కపూర్ తండ నిరుద్యోగులు ఈనెల 22 నాడు తలపెట్టే ఏజెన్సీ బంద్ కి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలనీ కోరారు. వారితోపాటు ప్రేమలత, అశ్విని, సాయి ప్రియ, సచిన్, అజయ్, నితీశ్, ప్రెందాష్,లు ఉన్నారు.

# డేంగ్యూ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు





**-డెంగ్యూ ప్రబలకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలి**
**-జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**

చాప కింద నీరులా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నిర్మూలించేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కలె క్టర్ రాజర్షి షా తెలిపారు. డెంగ్యూ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించి ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం ప్రజ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదిలాబాద్ మున్సిపాలిటీ పరి ధిలో



డెంగ్యూ కేసులు పెరుగు తున్న నేపథ్యంలో, డెంగ్యూ కేసుల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్య ఆరో గ్యశాఖ, మునిసిపల్ శాఖ మె ప్మా సిబ్బందితో కలిపి "అర్బన్ డేంగ్యూ ఏక్షన్ ప్లాన్" రూపొం దించి. దాన్ని అమలు పరచటా నికి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఇందులో భాగంగా ఆదిలా బాద్ మునిసిపాలిటీ పరిధిలోని 49 వార్డులలో వైద్య ఆరోగ్యశా ఖ, మున్సిపల్ శాఖ, మెప్మా సి బ్బంది అంతా కలిసి డ్రైడే, ఏం టీ లార్వా, స్ప్రేయింగ్, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించా రు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికా రి (డిఎంఅండ్ హెచ్ ఓ)కె.క్రిష్ణా, జిల్లా మలేరియా అధికారి మిట్ పల్లివార్ శ్రీధర్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ సాధన, మున్సిపల్ కమిషనర్, మెడికల్ ఆఫీసర్స్ , మెప్మా టీంలీడర్ భా గ్యలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా అధికారులు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓ కు సన్మానం

**నార్నూర్ తరంగాలు**



బదిలీపై వచ్చిన ఏఈ ఓ దేవేందర్ కు బిజెపి నాయకులు సోమవారం మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేశారు. వ్యవసాయ పరంగా రైతులకు అన్ని రకాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రాథోడ్ బిక్కు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల జమడా నందు రాఖీ పండుగ ఘనంగా జరుపుకున్నారు

**నార్నూర్ తరంగాలు**



ప్రభుత్వ గిరిజన ఆశ్రమం ఉన్నత బాలికల పాఠశాల జమడా నందు ఈ రోజు రాఖీ పూర్ణిమ విద్యార్థినిలు ఒకరిని ఒకరి రాఖీ కట్టుకొని నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష దేశానికి మనమందరం రక్ష అని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులు విద్యార్థులు నినాదించారు ప్రధానోపాధ్యాయులు చవాన్ వందన గారు సమక్షంలో బాలికలు రాఖీపూర్ణిమ ఘనంగా జరుపుకున్నారు మరియు వారికి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సీట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో వార్డెన్ మలుపు ఉపాధ్యాయులు రాథోడ్ రవీందర్ రజినీకాంత్ హీరామన్ ,గారు PS హెచ్ఎం తుకారం జాదవ్ గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభ్యుదయ కాలనీలో రామాలయ నిర్మాణం

**తరంగాలు** గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యుదయ కాలనీలో సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు రామాలయ నిర్మాణ క్రమంలో ముందుగా సింహద్వారా ప్రతిష్ట పూజలు నిర్వహించి గర్భగుడి యొక్క దర్వాజ ఎత్తడం జరిగింది. ఈ కార్యక్రమానికి పస్ర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి ఉత్సాహంతో పూజలను జరిపించారు. ఈ రామాలయం రాంపూర్ గ్రామ రామాలయంగా ఎల్లప్పుడూ పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు రాంపూర్ లోని అన్ని ప్రాంతాల వారికి అన్ని రకముల స్వేచ్ఛ ఉంటుందని అందరం ఏకాభిప్రాయంతో నిర్ణయించుకున్నారు. ఈ గుడి నిర్మాణ ప్రస్తావ్యాన్ని గ్రామస్తులు వివరిస్తూ రామాలయం 2019లో



డిసెంబర్ 6వ తారీకున శంకుస్థాపన చేయబడింది. మొట్టమొదట ఈ గుడి నిర్మాణానికి మా కాలనీవాసుల అభ్యర్థనను గౌరవించి దయార్థ హృదయుడైనటువంటి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిసి సభ్యులు పైడాకుల అశోక్ చల్వాయి ఏకకాలంలో పెద్ద మొత్తంలో చేసిన ఆర్థిక సహాయంతో గర్భగుడి, మండపము స్లాపులు, మరియు గుడి ప్రహరీ నీ మా అందరి ఐక్య కృషితో పూర్తి చేయించామని గుర్తుచేసుకున్నారు. అప్పట్నుంచి మా దగ్గర ఉన్న ఆర్థిక పరిస్థితులు సరిపోక ఈ గుడి తాత్కాలికంగా పనులు నిలపవలసి వచ్చిందని ఇప్పుడు పెద్ద మొత్తంగా సహాయం చేసే దాతలు ముందుకు రావడం వలన తిరిగి ఈ గుడి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టుకుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పసరా, రాంపూర్ ,అభ్యుదయకాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దుబాయ్ లో రక్షాబంధన్ వేడుకలు..

- తెలంగాణ కార్మికులకు రాఖీ కట్టిన ప్రియా సింగిరెడ్డి..


**తరంగాలు-** వేములవాడ రూరల్

వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామానికీ చెందిన వెంకట్ రెడ్డి, ప్రియా సింగిరెడ్డి దంపతులు గత 15 ఏళ్లుగా యూఏఈ లోని అబుదాబి లో స్థిరపడ్డారు, పల్లెటూరి లో పుట్టిన వీరు మన అన్న భావన తో ప్రతి సంప్రదాయ కార్యక్రమంలో పాల్గొంటు ఉంటారు. ప్రతీ ఏటా అబుదాబి నుంచి బర్ దుబాయ్ ఏరియాలో ఉన్న తెలుగువారికి రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని ప్రియా సింగిరెడ్డి కార్మికులుగా పనిచేస్తున్న వేములవాడ నియోజకవర్గం లోని తెలుగువారికి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మోతే రాములు , బొల్లి



కుమార్, ఇతర వ్యాపారుల కంపెనీ స్టాఫ్ కి రాఖీలు పంపిస్తారు. ఈ సారి సెలవు రోజు రావడం వల్ల తానే స్వయంగా 200 కిలోమీటర్ల దూరం ప్రయాణించి అందరికి తనచేతులతో రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ప్రియా సింగిరెడ్డి మాట్లాడుతూ ఇంత మంది నా అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టడం నా అదృష్టం గా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. అలాగే కార్మికులు అధైర్యంతో ఆత్మ హత్యలకు పాల్పడొద్దని ఏదైనా సమస్య వస్తే నా వంతు సహాయం అందిస్తానని వారికి తెలియజేసారు.ఇంతకు ముందు కూడా నియోజకవర్గ గ్రామాల్లో పలు సమస్యల్లో ప్రియా సింగిరెడ్డి సేవలు చేసినట్టు 'నా కలం నా అక్షర సత్యం' ఫేస్బుక్ పేజీ టీమ్ సభ్యులు మానాల వంశీ చెప్పారు.రాఖీ కట్టిన ప్రియా సింగిరెడ్డి కి బొల్లి కుమార్ ,మల్లేష్ కోరేపులు పట్టు చీరను ఆడ పడుచు కట్నంగా అందించారు. ఈ కార్యక్రమంలో దేశావేని శంకర్, మోతె బాబు ,కిషన్, కుమార్ ఎగుర్ల, జెడ మల్లేష్, తిరుపతి, నందు, లక్ష్మణ్, కిషన్, సుమంత్ , రాము తో పాటు తదితరులు ఉన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై



**తరంగాలు-** శంకరపట్నం

శంకరపట్నం మండల పరిధిలోని కరీంనగర్ టు వరంగల్ జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఆదివారం వెహికిల్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని నంబర్ ప్లేట్ లేని వాహనాలను,ట్యాంపరింగ్ చేసిన,సగం నంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడిపితే ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే క్రిమినల్ కేసులు తప్పవని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాల పండగ రాఖీ



**తరంగాలు-**ఆర్మూర్

మన సంస్కృతి సంప్రదాయాల పండగ రాఖీ అని బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ స్వభావిక గౌడ్ అన్నారు.. సోమవారం రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోదరుడు రాహుల్ గౌడు కు రాఖీ కట్టినారు ..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మనుషుల మధ్య మానవ సంబంధాలు ప్రేమను రాగాలు దూరం కాకుండా ఉండేందుకు దేశ నాయకుల స్వతంత్ర సమరయోధుల పోరాటాలను చిన్ననాటి నుండే పిల్లలకు తెలియజేయాలని అన్నారు

# ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు..

- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**తరంగాలు-**భువనగిరి కలెక్టరేట్

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే కే కె కట్ చేసి ఫోటో జర్నలిస్ట్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల గర్భం లో కలిసిన చరిత్ర ను సజీవంగా నిలిపేది ఫోటో అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు టిపిజెఏ జిల్లా అధ్యక్షులు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు కృపా నగర ఫణిదర్, గుజ్జ నరేష్,



ప్రధాన కార్యదర్శి కోల్లోజు శివ కుమార్,కోశాధికారి మోగిలిపాక కనుక రాజు,సహాయ కార్యదర్శి ఎం డి జాకీర్ ,ప్రచార కార్యదర్శి కర్రె గణేష్, సభ్యులు దేశ్ పాండ్ నరసింహా , కృపా నగరం అభిలాషు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాలేదంటూ రైతుల ఆందోళన

- నంగునూరులో సీఎం దిష్టిబొమ్మతో శవయాత్ర
- జగిత్యాలలో రిలే నిరాహారదీక్ష, డీఏఓ హామీతో విరమణ

**తరంగాలు-**నంగునూరు/మల్లాపూర్

రైతులందరికీ రుణమాఫీ కాలేదని, ఎలాంటి షరతులు లేకుండా ప్రతిఒక్కరికీ రుణమాఫీ చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో రుణమాఫీ కాలేదంటూ రైతులు అందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. సోమవారం ఉదయం గ్రామంలోని రైతులు ఒక చోట కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాడె కట్టారు. ప్రధానవీధుల్లో తిరుగుతూ 'సీఎం డౌన్ డౌన్', 'అబద్దాల సీఎం రాజీనామా చేయాలి' అంటూ అంటూ నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ శవయాత్ర కొనసాగించారు. గ్రామంలో 550 మంది రైతులు రుణాలను తీసుకుంటే 130 మందికే రుణమాఫీ అయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికి దిష్టిబొమ్మ శవయాత్రలో పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి,



తహసీల్దార్ వీర్‌సింగ్, అగ్రికల్చర్ ఆఫీసర్ లావణ్య అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. దాంతోపాటు వారం రోజుల్లో సమస్యలు ఉన్న రైతుల వద్దకు అధికారులు వచ్చి సర్వే చేపట్టి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ముత్యంపేటలోని ఇండియన్ బ్యాంకులో సాంకేతిక సమస్య కారణంగా లక్షలోపు రుణాలు మాఫీ కాలేదని, వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి పంపినట్టు అధికారులు తెలిపారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని జగిత్యాల డీఏఓ వాణి చెప్పారు. అధికారుల హామీ మేరకు రైతులు నిరాహార దీక్ష విరమించారు. అనంతరం అధికారులు రైతులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు దేశెట్టి నగేష్, తోట శ్రీనివాస్, ద్యాగ రాజాశేఖర్, బైరి రవికుమార్, రకేష్, దేవరెడ్డి, సతీష్, రమేష్, ఎర్రన్న, శంకర్, ఎదులపురం రాజశేఖర్, రాములు, నారాయణ, అమీన్, నర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**తరంగాలు** గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలను మహిళలు సోమవారం ఎంతో గౌరవంగా ప్రేమతో జరుపుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వచ్చి పోయే బస్సుల ద్వారా కార్ల ద్వారా ఇతర వాహనాల ద్వారా ఆడపడుచులు తమ పుట్టింటికి చేరుకొని తమతోబుట్టువులకు అన్నలకు తమ్ముళ్లకు అక్కలు చెల్లెమ్మలు రాఖీలు కట్టి స్వీట్లు తినపించారు. అంతేకాక రాఖీ కట్టిన చెల్లెమ్మలకు అన్నయ్యలు పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించారు. ఒక అపూర్వమైన ప్రేమ ఘట్టంగా రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలోనూ నిలిచిపోయింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి సీతక్క మండలంలోని పలువురు ప్రముఖ కాంగ్రెస్ నాయకులకు రాఖీ కట్టి ప్రేమానురాగాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటకృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకుడు పెండెం శ్రీకాంత్ లు సీతక్కతో రాఖీలు కట్టించుకుని చీరలను కానుకగా అందించారు. ఉచిత బస్సు ప్రయాణం కావడంతో మహిళలను పూర్తిస్థాయిలో బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులన్నీ మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.

# రాయపర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా అనిల్



**తరంగాలు** రాయపర్తి

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్ యాదవ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన అనిల్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఏబీవీపీ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలు చేపట్టి బాధ్యత యుత స్థాయిలో సేవలందించినట్లు తెలిపారు. ముఖ్య కార్యకర్తగా ఉంటూ విద్యార్థులను సంఘటితం చేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్టపడినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మండల బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా నాయకుడు గడ్డం నరేందర్, బీజేవైఎం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదలు తెలిపారు.

# కనుమరుగవుతున్న చిత్రాలకు సజీవ సాక్ష్యం ఫోటోగ్రఫీ



**తరంగాలు-**రాయపర్తి

కాల గర్భంలో కనుమరుగవుతున్న చిత్రాలకు సజీవ సాక్షాన్ని అందించేది ఫోటోగ్రఫీ మాత్రమే అని ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు పొగులకొండ అశోక్ అన్నారు. సోమవారం 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితమహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ఒక్క క్లిక్ తో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తి ఒక్క ఫోటోగ్రఫీకే ఉంది అన్నారు. ప్రతీ క్షణాన్ని మన కళ్లెదుట చెదరని జ్ఞాపకంగా నిలిపి ఉంచేది ఫోటో మాత్రమే అని వ్యాఖ్యానించారు. మాటల్లో చెప్పలేని వంద భావాలు ఒక్క ఫోటోతో పలికించగలమనేది అక్షరసత్యం అన్నారు. టెక్నాలజీ పరంగా స్మార్ట్ ఫోన్లు రావడంతో ఫోటోగ్రఫీ వ్యవస్థ కొంత మసకబారిది అనేది వాస్తవం అన్నారు. ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్, ఆకారుపు విష్ణు, మొరపోజు రాజశేఖర్,గాజుల రాజు, పాము భరత్, గోరంట్ల ప్రభాకర్, గజవెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# స్వాతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు వర్ధంతి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 19 తరంగాలు**
వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర సమరయోధులు. వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు వర్ధంతి ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ మండల ఆర్యవైశ్య మహాసభ. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ముత్యాలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ఆయన సమాధి వద్ద పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లు స్వీట్స్ పంచి పెట్టారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ. మాజీ ఎంపీటీసీ విజయేందర్ రెడ్డి.పంచాయతీ కార్యదర్శి గిరి. సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ బాబూజీ మహాత్మా గాంధీ పిలుపునందుకొని స్వతంత్రబి సంగ్రామంలో పాల్గొని స్వసంత్రం తీసుకొచ్చిన మహనీయులు బిక్కుమాండ్ల ముత్యాల గ్రామపంచాయతీని ఆవాసంగా ఏర్పరచుకొని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ గా కల్వకుర్తి సమితి అధ్యక్షులుగా పదవులు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన గొప్ప మహనీయులు గ్రామంలో విద్య అభివృద్ధి కోసం తన వ్యవసాయ పొలాన్నిబి పాఠశాలకు ఉదారంగా అందించి ఎందరో పేద విద్యార్థుల విద్యను ముంగిట్లోకి తెచ్చారు ఆయన అందించిన అట్టి స్థలంలో నేడు ఎన్నో పాఠశాలలు కొనసాగుతున్నాయి ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు. మాజీ ఉపసర్పంచ్. క్యాసారపు వెంకటయ్య.పూరి వజ్రాలింగం ఎండి రషీద్. శంకర్. తిరుపతిరెడ్డి మల్లయ్య. దేవేందర్. శేఖర్. సమీర్ హమ్మద్ షేక్ గజిని శీను బుచ్చయ్య తో పాటు తదితరులు ఉన్నారు

# నేడు ఉచిత వైద్య శిబిరం




**కల్వకుర్తి ఆగస్టు 19 తరంగాలు**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం జంగారెడ్డిపల్లి లో 20-08-2024 ఉదయం 10నుంచి 1గంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్త ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గాంధీభవన్ లో రాఖీ వేడుకలు



**హైదరాబాద్ ఆగస్టు 19 తరంగాలు**
రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రాఖీ కట్టిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత . రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగింటి ఆడపడుచులకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసిన రావుల



**తరంగాలు**
రాఖీ పండుగ సందర్భంగా సోదరి విజయలక్ష్మి రావుల చంద్రశేఖరరెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అన్నకు చెల్లిరక్ష చెల్లికి అన్నరక్ష అని సమాజములో ఎన్నో వ్యవహారిక బంధాలు ఉన్న అత్యంత అనుబంధం తోబుట్టువులది అని అనుక్షణం సోదరుల సంక్షేమం కోరుకునేది మాత్రం అక్కాచెల్లెళ్ళు మాత్రమే అన్నారు. యాంత్రిక జీవితంలో అనుబంధాలు, ఆత్మీయతలు కరువు అవుతున్న ఈరోజుల్లో బావి తరాలకు వ్యవహారిక,సంప్రదాయ,ఆత్మీయ పలకరింపులు

# గౌరారం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆమనగల్ ఆగస్టు 19 తరంగాలు**
రంగారెడ్డి జిల్లా అమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం గ్రామంలో 507, జనాభా నివాసం ఉంటున్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, రేషన్ షాప్, పోలింగ్ బూత్, అన్ని వసతులు కలిగి ఉన్నాయి. గతంలో గౌరవం గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఎంపీడీవో కార్యాలయం కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసంలో గౌరారం గ్రామ యువ నాయకులు చిటుగోరి సీతారాం రావు, నిట్ట కొండల్, జగన్, మైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, రాఘవేందర్, గ్రామ ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపతి రెడ్డి, సురేందర్ రావు, వీరేష్, వేంకట్ రెడ్డి, మహేష్, శివ, గ్రామ యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నయ్యకు రాఖీ



**వనపర్తి ఆగస్టు 19 తరంగాలు**
వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు గంగవరం రామకృష్ణారెడ్డికి రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఆయన సోదరి లావణ్య సాంప్రదాయ బద్ధంగా రాఖీ కట్టి స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రేమానురాగాలకు ప్రతీక ఈ పండుగని అని ఆయన అన్నారు. వనపర్తి ప్రజలందరికి శు భాకాంక్షలు తెలిపారు.

# అక్కకు రాఖీ కట్టిన సోదరి



**వనపర్తి ఆగస్టు 19 తరంగాలు**
భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు ప్రాధాన్యత ఇచ్చారు. అన్నా చెల్లెలు, అక్కతమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన నరసింహా రాజ్, శిరీష దంపతులకు ఆరాధ్య, ఆశ్రీజ ఇద్దరు కూతుళ్లు వీరికి అన్న, తమ్ముడు లేకపోవడంతో చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష అంటూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వీరి ఆనందానికి తల్లిదండ్రులు సైతం తోడయ్యారు. నేర్పించాల్సిన బాధ్యత మరవొద్దని అన్నారు. సిరిసంపదలు తాత్కాలికమేనని అనుబంధాలు ఆత్మీయతలు మాత్రమే శాశ్వతం అని అన్నారు. మనవెంట వచ్చేవి మంచి చెడు మాత్రమే అని గుర్తెరిగిన నాడు మానవ మనుగడకు సార్థకత చేకూరుతుంది అని మనం చూపిన ఆత్మీయత,చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోతాయి అని అన్నారు. మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ఆమనగల్ ఆగస్టు 19 తరంగాలు**
ఒక ఫోటో సజీవ సాక్షానికి నిదర్శనం అని ఎన్నో భావాలను ఒక చిత్రంతో తెలిపేదే ఫోటోగ్రఫీ అని ఫోటోగ్రాఫర్ నాయకులు తెలిపారు. సోమవారం "ప్రపంచ ఫోటోగ్రఫీ "సృష్టికర్త లూయిస్ డాగురె జయంతిని పురస్కరించుకునే నిర్వహించే ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఆమనగల్ పట్టణంలో ఫోటోగ్రాఫర్ సంఘం ఘనంగా జరుపుకుంది ఈ సందర్భంగా డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షులు కాడిగే సత్యం,ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జావేద్,కోశాధికారి వెంకటేష్ యాదవ్ మరియు ఎంఏ అలీం, జబ్బార్,యాదగిరి, నాజర్ ,శ్రీకాంత్. మహేష్,రాజు నరసింహ, శేఖర్,గఫార్, ఖలీమ్, రఫీ, ప్రవీణ్ రెడ్డి, గణేష్ ,శ్రీశైలం,మహేష్, మొదలైన వాళ్లు పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం



**వనపర్తి ఆగస్టు 19 తరంగాలు**
తెలంగాణ సమగ్ర శిక్ష,అలిమ్కో(ALIMCO) ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రము లో దివ్యాంగ విద్యార్థుల ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిభిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి, వారికి అవసరమైన ఉపకరణాలను గుర్తించి తర్వాత ఉచితంగా అందచనున్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగ విద్యార్థులు వినియోగించుకోవాలని డీఈవో గోవిందరాజులు తెలిపారు. వివరాలకు 94923 53650ను సంప్రదించాలన్నారు.

# రుణమాఫీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులు

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్**



**వనపర్తి ఆగస్టు 19 తరంగాలు**
వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారులను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. మండల వ్యవసాయ అధికారులకు కేటాయించిన మండల వ్యవసాయ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రైతులకు అందుబాటులో ఉండి వారి నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఏఈఓ కు సన్మానం




**నార్నూర్ ఆగస్టు 19 తరంగాలు**
బదిలీపై వచ్చిన ఏఈ ఓ దేవేందర్ కు బిజెపి నాయకులు సోమవారం మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేశారు.వ్యవసాయ పరంగా రైతులకు అన్ని రకాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు.సన్మాన కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రాథోడ్ బిక్కు తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# వెలుగులోకి నయా యూపీఐ స్కామ్..
## రిక్వెస్ట్ పేరుతో బ్యాంకు ఖాతా ఖాళీ

భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్ సేవలు అనతి కాలంలో ప్రజాదరణను పొందాయి. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ క్యూఆర్ కోడ్, యూపీఐ ఐడీ సిస్టమ్‌తో ఆన్‌లైన్ చెల్లింపులను చేసే అవకాశం ఉండడం వల్ల ఎక్కువ మంది ఈ చెల్లింపును ఇష్టపడుతున్నారు. అయితే మంచి ఉన్న చోటే చెడు ఉన్నట్లే యూపీఐ సేవల్లోని లొసుగులను ఉపయోగించుకుని కొంతమంది అకౌంట్స్‌లోని డబ్బు తస్కరిస్తున్నారు. ముఖ్యంగా స్కామర్‌లు ఆటో పే రిక్వెస్ట్ ద్వారా యూపీఐ యూజర్ల నుంచి సొమ్మును కాజేస్తున్నారు. ఈ రిక్వెస్ట్‌లను ఏమరుపాటుగా ఆమోదిస్తే మీ ఖాతాలోని సొమ్ము మాయం అవుతుంది. యూపీఐ కలెక్ట్ మనీ ఫ్రాడ్‌గా పేర్కొంటున్న ఈ తాజా యూపీఐ స్కామ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యూపీఐ కలెక్ట్ మనీ స్కామ్ ఒక సాధారణ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది. గతంలో యూపీఐ రిక్వెస్ట్ ద్వారా సొమ్ము కాజేసే కేటుగాళ్లు ఇప్పుడు పేటీఎం,




నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పేరుతో దోచేస్తున్నారు. ముఖ్యంగా పే రిక్వెస్ట్ పేటీఎం, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలే నోటిఫికేషన్ పంపాయనుకునేలా ఆటో పే రిక్వెస్ట్‌ను పంపుతున్నారు. అయితే ఏది నిజమైన రిక్వెస్ట్, ఏది మోసపూరిత రిక్వెస్ట్ అనేది తెలియక వినియోగదారులు మోసానికి గురవుతున్నారు. పొరపాటున మీరు ఈ అభ్యర్థనను మీ సొంత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ అని భావించి ఆమోదిస్తే మీ ఖాతా నుంచి సొమ్ము ఖాళీ అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రజలు యూపీఐ ఐడీలను మెరుగ్గా వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. యూపీఐ ఐడీలు ఎక్కడా డిస్‌ప్లే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. యూపీఐ ఐడీలు సాధారణంగా యూపీఐ ప్రొవైడర్ పొడిగింపుతో ఫోన్ నంబర్ చివరన ఏ యూపీఐ ప్రొవైడర్ ఐడీతో వస్తాయి. ఇలా సింపుల్‌గా కనుగొనేలా యూపీఐ ఐడీలు ఉండడం వల్ల స్కామర్లు ఈజీగా ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అలాగే షాపింగ్, రెస్టారెంట్లు, మాల్స్, పార్కింగ్ ప్లేస్‌ల వంటి ప్రాంతాల్లో యూపీఐ ఐడీలను కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యూపీఐ ఐడీలు తెలుసుకున్న స్కామర్లు ఆటో పే రిక్వెస్ట్ ద్వారా డబ్బును తస్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ వినియోగదారులు చాలా జాగ్రత్త పడాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆటో పే రిక్వెస్ట్‌లను యాక్సెప్ట్ చేయకుండా ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలని కోరుతున్నారు.

## మళ్లీ అప్పర్ సర్క్యూట్ దాటేసిన ఓలా ఎలక్ట్రిక్.. దాదాపు రెట్టింపైన షేర్




ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ స్పీడ్ మిషన్‌లా దూసుకెళ్తోంది. సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్ల బీఎస్ఈ లో ఓలా ఎలక్ట్రిక్ షేర్ మరో 10 శాతం వృద్ధి చెంది 52 వారాల గరిష్ట స్థాయి రూ.146 పలికింది. తద్వారా ఓలా ఎలక్ట్రిక్ షేర్ సోమవారం మో అప్పర్ సర్క్యూట్ ను దాటేసింది. ఈ నెల 9న దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయినప్పటి నుంచి ఓలా ఎలక్ట్రిక్ పేరెంట్ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ షేర్ 92 శాతం వృద్ధి చెందింది. ఐపీఓ ద్వారా ఓలా ఎలక్ట్రిక్ దేశీయ స్టాక్ మార్కెట్లలో రూ.76లకే లిస్టయింది. దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు, పొజిషనల్ ట్రేడర్ల దన్నుతో ఓలా ఎలక్ట్రిక్ ర్యాలీ కొనసాగింది. ఫలితంగా హెచ్ఎస్ బీసీ టార్గెట్ ప్రైస్ రూ.140 మార్కును ఓలా ఎలక్ట్రిక్ దాటేసింది. సుస్థిర రెగ్యులేటరీ మద్దతు కలిగి ఉన్న ఓలా ఎలక్ట్రిక్ సంస్థకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభిస్తుందని హెచ్ఎస్బీసీ తెలిపింది. ఖర్చులు తగ్గించడంతోపాటు బ్యాటరీ వెంచర్‌లో పాజిటివ్ రిస్క్-రివార్డు ఓలా ఎలక్ట్రిక్ సామర్థ్యంగా ఉంది. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ ద్వారా ఓలా ఎలక్ట్రిక్ దేశీయ మార్కెట్లలో లిస్టయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికం రెవెన్యూలో 32శాతం గ్రోత్ నమోదు చేసుకున్నది ఓలా ఎలక్ట్రిక్. 2023-24తో పోలిస్తే ఈ ఏడాది నికర నష్టం రూ.267 కోట్ల నుంచి రూ.347 కోట్లకు పెరిగింది. మరోవైపు ఇటీవలే ఓలా ఎలక్ట్రిక్.. తన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రోడ్ స్టర్ సిరీస్ మోటారు సైకిళ్లను ఆవిష్కరించింది. ఈ సిరీస్ మోటారు సైకిళ్లలో ఓలా రోడ్‌స్టర్ , ఓలా రోడ్‌స్టర్‌ం , ఓలా ఎలక్ట్రిక్ రోడ్ స్టర్ ప్రో మోటారు సైకిళ్లను భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.

## జొమాటో షేర్లకు కొత్త టార్గెట్ ధరలివే..
## బల్లగుద్ది చెబుతున్న బ్రోకరేజీలు..

ఫుడ్ డెలివరీ స్టార్టప్ కంపెనీ జొమాటో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఇప్పటికే కొన్ని త్రైమాసికాలుగా కంపెనీ లాభదాయకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కంపెనీ క్విక్ కామర్స్ వెంచర్ విశ్లేషకుల అంచనాలకు అందని వేగంతో ముందుకు సాగటం కంపెనీకి కలిసొస్తోంది. దీని ఫలితంగా స్టాక్ మార్కెట్లలో జొమాటో స్టాక్స్ బలమైన పనితీరును కనబరుస్తున్నాయి. నేడు ఇంట్రాడేలో జొమాటో స్టాక్ 6 శాతానికి పైగా పెరుగుదలతో సరికొత్త గరిష్ఠాలకు చేరుకున్నాయి. ఇంట్రాడే పెరుగుదల కారణం ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్ల ధర రూ.280.90 వద్ద కొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. దీని తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపటంతో స్టాక్ స్వల్పంగా తగ్గి 1.27 గంటల




సమయంలో రూ.266 సమీపంలో ట్రేడింగ్ కొనసాగిస్తోంది. అయితే జొమాటో షేర్లు సరికొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకోవటం వెనుక దాని క్విక్ కామర్స్ వెంచర్ Blinkit పెద్ద కారణంగా నిలిచింది. అవును రక్షాబంధన్ ముందురోజైన ఆదివారం నాడు బ్లింకిట్ ఆర్డర్‌లు ఆల్‌టైమ్ హైకి చేరుకున్నాయనే వార్తలు కంపెనీ షేర్లను సానుకూలంగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలో బ్లింకిట్ ప్రతి నిమిషానికి రాఖీల కోసం ఏకంగా 693 ఆర్డర్లను అందుకుని రికార్డు పనితీరును నమోదు చేసింది. ప్రజల నుంచి బ్లింకిట్ చాక్లెట్స్ వంటి ఇతర వస్తువులకు సైతం భారీగా ఆర్డర్లను అందుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ సమయంలో ప్రముఖ విదేశీ బ్రోకరేజ్ సంస్థ UBS జొమాటో షేర్లకు BUY రేటింగ్‌ను కొనసాగించింది. అలాగే టార్గెట్ ధరను బ్రోకరేజ్ హౌస్ రూ.320కి పెంచింది. దీనికి ముందు గతంలో యూబీఎస్ జొమాటోకు రూ.260 టార్గెట్ ధరగా ఇచ్చింది.

## మెగా వేలంలో ముగ్గురు
# ఆటగాళ్ళపై కన్నేసిన సీఎస్‌కే

ప్రతి మూడు సీజన్‌ల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్లో మెగా వేలం నిర్వహించాలనే నియమం ఉంది. 2025కి ముందు మెగా వేలం ఉంటుంది. అది ఈ ఏడాది డిసెంబర్‌లో జరగవచ్చు. వేలం సమయంలో, అన్ని జట్లూ తమ జట్టును మొదటి నుంచి మార్చుకునే అవకాశం ఉంటుంది. బలమైన జట్లలో ఒకటిగా నిలిచింది. కానీ, ఇతర ఫ్రాంచైజీల వలె, ఆ జట్టు కూడా కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాల్సి ఉంది. ఫ్రాంచైజీ వేలంలో ఆల్ రౌండర్లపై ఓ కన్ను వేయనుంది. భారత జట్టు ప్రముఖ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యుడు. వేలానికి ముందు అశ్విన్‌ను రాజస్థాన్ జట్టు అట్టిపెట్టుకుంటుందన్న ఆశ చాలా తక్కువ. అశ్విన్ వేలంలో అమ్మకానికి వస్తే, ఈ అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్‌ను కొనుగోలు చేసే అవకాశాన్నికోల్పోదు. అశ్విన్ తన కెరీర్‌ని తరపున ఆడుతూ



ప్రారంభించాడు. ఇది కాకుండా, అశ్విన్ తమిళనాడు, చెన్నైకి చెందినవాడు. అతనికి చెన్నైలో ఆడిన అనుభవం చాలా ఉంది. చెపాక్ అతని హోమ్ గ్రౌండ్. ఈ విధంగా అశ్విన్‌ను వేలంలో కొనుగోలు చేయడం సీఎస్‌కేకు లాభదాయకమైన ఒప్పందం. ఆస్ట్రేలియా స్టార్ ఆల్-రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా వేలంలో రావడం ఖాయం. ఎందుకంటే, ఆర్ సిబీ అంత ఖరీదైన ఆటగాడిని రిటైన్ చేయదు. పర్స్ ని పెంచుకోవడానికి ఈ నిర్ణయం తీసుకోవచ్చు. గ్రీన్ ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో లాంగ్ సిక్స్‌లు కొట్టడంలో పేరుగాంచాడు. తన ఆరవ టైటిల్‌ను గెలుచుకోవడంలో గ్రీన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ 2023లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. అయితే, గాయం కారణంగా కొన్ని మ్యాచ్‌లు మాత్రమే ఆడగలిగాడు. ఆ తర్వాత, స్టోక్స్ ఆడేందుకు అందుబాటులో లేనందునఅతన్ని 17వ సీజన్‌కు ముందు విడుదల చేసింది. అయితే, స్టోక్స్ ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. మళ్లీ టి20 క్రికెట్‌లోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. తన పాత ఆటగాళ్లపై మరోసారి వేలంలో పందెం వేసే అవకాశాన్ని కోల్పోదు.

# ప్రతి ఒక్కరు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే: జై షా

గాయాల కారణంగా ఆటకు దూరమై.. మళ్లీ జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ కార్యదర్శి జై షా ఇదివరకే వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోసారి ఇదే విషయంపై ఆయన స్పష్టత ఇచ్చారు. భారత క్రికెటర్లు తమ ఫిట్‌నెస్, ఫామ్‌ను నిరూపించుకోవాలంటే.. డొమిస్టిక్ అత్యుత్తమ వేదిక అని జై షా పేర్కొన్నారు. అయితే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి వారికి మాత్రమే కొన్ని మినహాయింపులు ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా రవీంద్ర జడేజా గాయంను గుర్తుచేశారు. 'రెండేళ్ల క్రితం రవీంద్ర జడేజాకు గాయం అయింది.కోలుకున్న తరువాత దేశవాళీలో ఆడమని నేనే కోరా. ఇప్పుడు దాన్ని తప్పనిసరి చేశాం. క్రికెటర్ల విషయంలో మేం స్ట్రిక్ట్‌గా ఉందామనుకున్నాం. ఎవరైనా గాయాలకు గురై విరామం తీసుకొని.. మళ్లీ



జాతీయ జట్టులోకి రావాలని భావిస్తే ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. వారు దేశవాళీ క్రికెట్‌ను వేదికగా చేసుకోవాలి. విరాట్, రోహిత్, బుమ్రా వంటి టాప్ క్రికెటర్లకు కొన్ని మినహాయింపులు ఉన్నాయి. దేశవాళీలో ఆడుతూ గాయపడితే జట్టుకు చాలా నష్టం. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలలో టాప్ క్రికెటర్లు ఆడటం మనం చూడలేదు. మన ప్లేయర్లకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే గాయపడిన వారి పరిస్థితి వేరు' అని జై షా చెప్పారు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ 2024 ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారు. దాదాపు అందరు భారత క్రికెటర్స్ ఈ టోర్నీలో ఆడుతున్నారు. సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన ఇషాన్ కిషన్ కూడా ఆడనున్నాడు. కోహ్లీ, రోహిత్ , బుమ్రా, అశ్విన్‌లు టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ఆడనున్నట్లు

## స్పోర్ట్స్

# టీమిండియాకు చుక్కలు చూపిస్తాం
### - ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియోన్




ఆస్ట్రేలియా చివరిసారిగా 2014-15లో బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత వరుసగా మూడుసార్లు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియాలో జరిగిన గత రెండు సిరీస్‌లను 2-1 తేడాతో టీమిండియా కైవసం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియోన్ మాట్లాడుతూ.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని తిరిగి గెలుస్తాం. గత దశాబ్ద కాలంగా బీజీటీ సిరీస్‌లో టీమ్ ఇండియా ఆధిపత్యం చెలాయించింది. అయితే ఈసారి కప్ గెలుస్తామని తేల్చిచెప్పాడు. దీని గురించి నాథన్ లియాన్ ఈఎస్‌పీఎన్‌తో మాట్లాడుతూ.. గత 10 ఏళ్లలో బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భారత జట్టు ఆధిపత్యం చెలాయించింది. స్వదేశంలోనూ, విదేశాల్లోనూ సిరీస్‌లు గెలిచింది. గత రెండు టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించడం అతిపెద్ద విజయం. భారత్‌తో టెస్టు సిరీస్ గెలిచి 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఓ రకంగా చెప్పాలంటే ఇది మాకు అసంపూర్తిగా మారింది. ఎన్నో ఏళ్లుగా ట్రోఫీని గెలవలేక పోవడంతో మా ఆటగాళ్లు విజయం కోసం ఆకలితో ఉన్నారు. ఈసారి ట్రోఫీని తిరిగి అందుకుంటామని నాథన్ లియాన్ విశ్వాసం వ్యక్తం చేశాడు. నాథన్ లియాన్ టీమిండియాతో 27 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 1249.1 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 121 వికెట్లు పడగొట్టాడు. నాథన్ లియాన్ తన టెస్టు కెరీర్‌లో భారత్‌పై అత్యధిక వికెట్లు పడగొట్టడం విశేషం. ఇప్పుడు నాథన్ లియాన్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వరుస ఓటములను ఛేదిస్తానని నమ్మకంగా ఉన్నాడు.

# దేవరతో తెలుగులోకి జాన్వీ ఎంట్రీ



జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర' సినిమాతో బాలీవుడ్ ముద్దుగుమ్మ అతిలోక సుందరి శ్రీదేవి గారాల పట్టి జాన్వీ కపూర్ ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి, సౌత్ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోంది. 2018లో దడక్ అనే హిందీ చిత్రంతో సినిమాల్లోకి ఆరంగేట్రం చేసిన ఈ చిన్నది ఓ పది చిత్రాల వరకు నటించింది కానీ రావాల్సినంత గుర్తింపు దక్కించుకోలేక. ఒక్క హిట్ కొట్టలేక పోయింది. తన అందాలతో బాలీవుడ్‌లో నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చిన ఈ సుందరి ఛాన్సులు దక్కించుకోవడంలో కాస్త వెనుకబడింది. అయితే తాజాగా ఈ అమ్మడు తెలుగు సినిమాల వైపు దృష్టి పెట్టడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చల్లోకి వచ్చింది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌తో నటిస్తున్న సినిమా కాకుండా రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తూ హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా దేవర సినిమా నుంచి ఎన్టీఆర్, జాన్వీలపై చిత్రీకరించిన చుట్టమల్లే పాటను రెండు వారాల క్రితం విడుదల చేయగా సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. అంతేకాదు యూ ట్యూబ్‌లో ఈ పాట ఇప్పటికే 7 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుని సరికొత్త రికార్డులను తిరగరాస్తూ ఓ సరికొత్త చరిత్రను లిఖిస్తోంది.

# కన్నప్ప నుంచి మరి కొన్ని పాత్రల విడుదల




ఓ మంచు విష్ణు 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్. బాలీవుడ్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు సంబంధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీం ఆ తర్వాత సినీయర్ నటి మధుబాల 'పన్నగ' అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబోతుందని.. తెలుగు సినీయర్ నటుడు దేవరాజ్ 'ముండడు' అనే ఎరుకల దొరపాత్రలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం. ఈ సినిమాలో సీనియర్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. పుళిందులు అత్యంత పురాతనమైన జాతి, సదాశివ కొండల్లో నివసిస్తుంటారు. వంశ పారంపర్యంగా ? పవిత్రమైన వాయు లింగాన్ని సంరక్షిస్తున్న ఈ పుళింద జాతిని భద్ర గణం అంటారు. భద్ర గణాన్ని నడిపించే నాయకుడే కంపడు అంటూ ముఖేష్ రిషి పోస్టర్‌ను విడుదల చేసింది. ఇతనితో పాటు టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ గవ్వరాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది. మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బ్జడెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.




# బ్రహ్మా ఆనందం గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తే.. హీరో దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్నట్లు తెలుస్తుంది. మరి ఆ దరిద్రం నుంచి హీరో బయటపడ్డడా లేదా అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్ 06న విడుదల చేయనున్నారు మేకర్స్. ఇక ఈ గ్లింప్స్ చివరిలో బ్రహ్మానందం పంచెకట్టులో మాస్ ఎంట్రీ ఇచ్చాడు.

# సమంత సంచలన నిర్ణయం! ఇకపై తెలుగు సినిమాల్లో కనిపించదా?



టాలీవుడ్ బ్యూటీ క్వీన్ సమంత ప్రస్తుతం సినిమాలేవీ చేయట్లేదు. శాకుంతలం, ఖుషి తర్వాత కూడా తెలుగు వెండితెరపై కనిపించలేదు సామ్. అయితే ఆ మధ్యన తన పుట్టిన రోజున నిర్మాతగా ఒక సినిమాను అనౌన్స్ చేసిందీ అందాల తార. ప్రస్తుతం ఆమె దృష్టంతా బాలీవుడ్ వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బానీ' పైనే ఉంది. రాజ్, డీకే తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ లో సమంతకు జోడీగా బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో వరుణ్ ధావన్ నటించాడు. ఎప్పటి నుంచో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ క్రేజీ వెబ్ సిరీస్ నవంబర్ 7న ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. కాగా ఇది సమంతకు ఇది రెండో వెబ్ సిరీస్. గతంలో ఇదే కాంబినేషన్ లో తెరకెక్కిన ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్‌లోనూ ఒక కీలక పాత్ర పోషించిందీ అందాల తార. దీని తర్వాత బాలీవుడ్ లో మరో క్రేజీ ప్రాజెక్టుకు సమంత గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. రాజ్ అండ్ డీకే నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతోన్న రక్త్ బ్రహ్మాండ్ లో సమంత కీలక పాత్ర పోషించనుందని టాక్. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్, వామికా గబ్బి కూడా యాక్ట్ చేశారు. ఈ చిత్రానికి రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహించారు. నెట్‌ఫ్లిక్స్ భాగస్వామ్యంతో రాజ్, డీకే ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సమంత ప్రస్తుతం తన దృష్టిని బాలీవుడ్ పైనే కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. తెలుగు సినిమాలను పూర్తిగా పక్కన పెట్టేసినట్లు తెలుస్తోంది. పాన్-ఇండియన్ సినిమాల కోసం టాలీవుడ్ నుంచి ఆమెకు అనేక ఆఫర్లు వస్తున్నాయని అయితే సామ్ మాత్రం హిందీ ఇండస్ట్రీ పైనే పూర్తిగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. చాలా మంది తెలుగు నిర్మాతలు క్రేజీ ఆఫర్లు ఇస్తున్నప్పటికీ హిందీ తో పాటు పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌లపైనే ఆమె ఎక్కువ దృష్టి పెట్టింది. ది ఫ్యామిలీ మ్యాన్: సీజన్ 2 ఘన విజయం సాధించడం ఆమె నిర్ణయానికి కారణం కావచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబైలో నే ఎక్కువగా ఉంటుంది సామ్. అసలు హైదరాబాద్ లో కనిపించడం లేదు. దీనికి తోడు ఇటీవల నాగ చైతన్య, శోభిత ఎంగేజ్మెంట్ జరగడంతో ఇక కొన్నాళ్లు ముంబైలో ఉండిపోవాలని ఈ అందాల తార డిసైడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది.




# 4 రోజుల్లోనే రికార్డ్ వసూళ్లు..

## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోన్న శ్రద్ధాకపూర్ స్త్రీ 2

బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ , రాజ్ కుమార్ రావు కాంబో రిలీజైన సీక్వెల్ 'స్త్రీ 2' . అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. పంకజ్ త్రిపాఠి కీలక పాత్రలో నటించిన ఈ ప్రాజెక్ట్ ఆగష్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఓపెనింగ్ డేన ఫైటర్, కల్కి 2898 ఏడీ (హిందీ) వసూళ్లను అధిగమించి ఈ ఏడాది హిందీ సినిమాలో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచింది. తాజాగా మరో అరుదైన మార్క్‌తో వార్తల్లో నిలిచింది. 4 రోజుల్లోనే 200 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇప్పటివరకు రూ.204 కోట్లు రాబట్టింది. నేడు రక్షాబంధన్ కావడంతో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఓ వైపు వేదా, మరోవైపు ఖేల్ ఖేల్ మే చిత్రాలున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో స్క్రీనింగ్ అవుతోంది. ఈ స్పీడు ఇలాగే కొనసాగితే రెండో వారం ముగిసే లోపు రూ.400 కోట్ల క్లబ్‌లోకి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఫస్ట్ లుక్, ట్రైలర్‌కు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేయడంలో కీ రోల్ పోషించాయని చెప్పాలి. ఈ చిత్రంలో అభిషేక్ బెనర్జీ, అపరశక్తి ఖురానా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**